క్లుప్తంగా

నేడు జ్యోతుల మహోత్సవం


ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

కోవెలకుంట్ల: మండలంలోని భీమునిపాడు గ్రామంలో వెలసిన చౌడేశ్వరీదేవి ఆలయంలో ఆదివారం జ్యోతుల మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. తెల్లవారుజాము నుంచి జ్యోతుల మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

ఫంక్షన్ హాల్‌కు స్థలం మంజూరుపై హర్షం

కొలిమిగుండ్ల: స్థానిక కస్తూర్బా పాఠశాల సమీపంలో ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం 1.60 ఎకరాల స్థలం మంజూరు చేయడంపై వైఎస్సార్‌సీపీ పబ్లిసిటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రామ్‌కో సిమెంట్ కంపెనీ రూ.2కోట్లతో అన్ని సదుపాయాలతో ఫంక్షన్ హాలు నిర్మించేందుకు ముందుకొచ్చారన్నారు. అయితే భూమి కేటాయింపులో ఆటంకాలు ఏర్పడటంతో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీతో చర్చించి ఎట్టకేలకు ప్రభుత్వ భూమిని కేటాయించేలా చేశారన్నారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ వైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సంప్రదాయాలను ఆచరిస్తేనే హిందువు


బోధనలు వినిపిస్తున్న భారతీస్వామి

డోన్ టౌన్: హిందూ సంస్కృతి, సంప్రదాయాలను ఆచరించినవారే నిజమైన హిందువులు అని భువనేశ్వరి పీఠం అధిపతి కమలానంద భారతీస్వామి అన్నారు. విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం సాయిత్రం స్థానిక గాయత్రీ పీఠంలో ఏర్పాటు చేసిన తత్సంగ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే హిందూ సంస్కృతి సంప్రదాయాలకు విశేషమైన ఆదరణ ఉందన్నారు. కార్యక్రమంలో శతావధాని గండ్లూరి దత్తాత్రేయశర్మ, విశ్వ హిందూ పరిషత్ డోన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

29న రాష్ట్రస్థాయి భజన పోటీలు

కోవెలకుంట్ల: మండలంలోని వల్లంపాడు గ్రామంలో వెలసిన కోదండ రామస్వామి ఆలయంలో ఈ నెల 29వ తేదీన రాష్ట్రస్థాయి భజన పోటీలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రథమ బహుమతిగా రూ. 25వేలు, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ. 20 వేలు, రూ.15వేలు అందజేస్తామన్నారు. అదేవిధంగా నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచిన బృందాలకు వరుసగా రూ. 10వేలు, రూ. 5వేలు చొప్పున బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.

గుర్తు తెలియని యాచకుడు మృతి



డోన్ టౌన్: రైల్వే స్టేషన్ ఆవరణలోని రన్నింగ్ రూం సమీపంలో గుర్తు తెలియని యాచకుడు (60) శనివారం మృతి చెందారు. మృతుని వద్ద ఏలాంటి ఆధారాలు లభించక పోవడంతో అనాథ శవంగా పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చామని రైల్వే పోలీసు పుల్లయ్య తెలిపారు. ఈ మేరకు పంచనామా నిర్వహించి ద్రోణాచలం సేవా సమితి ఆత్మ బంధువుల సభ్యుల సహాయంతో అంత్యక్రియలు పూర్తి చేశామన్నారు. షాదిఖానా రాజా ఆర్థిక సాయంతో సమితి తరఫున 76వ అంత్యక్రియలు పూర్తి చేశామని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పుల్లయ్య, పెద్దయ్య, ఆత్మబంధువులు రాజా, గురుస్వామి, తాహేర్, బాషా, సయ్యద్‌వలి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

బేతంచెర్ల: పట్టణంలోని సంజీవనగర్ కాలనీకి చెందిన యువకుడు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు పట్టణంలోని సంజీవనగర్ కాలనీకి చెందిన మాబాషా, హసీఫా దంపతుల కుమారుడు చిన్న పాంషావలీ(28) కాలనీ సమీపంలో ఉన్న పౌడర్ ఫ్యాక్టరీలో కూలీ పనిచేస్తూ అక్కడే నివాసం ఉంటున్నాడు. ఈనెల 4న మృతుడు కుమార్తె సన అనే చిన్నారిని కుక్కకొరికేందుకు వస్తుండగా అడ్డుకునే ప్రయత్నం చేశాడు. చిన్నారిని వదిలిపెట్టిన కుక్క తండ్రిపై దాడి చేసి రెండు చేతులను గాయపరిచింది. అతన్ని కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. పండుగ రోజున మరణ వార్త విని కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మృతుడికి భార్య ఉమ్మికుల్సం, కుమార్తె, కొడుకు ఉన్నారు. మంత్రి బుగ్గన కుమారుడు అర్జున్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు బాబుల్‌రెడ్డి, బ్రహ్మానాయుడు, తిమ్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

భక్తి శ్రద్ధలతో ఈదుల్ ఫితర్


బనగానపల్లె ఈద్గాలో ప్రసంగిస్తున్న మతగురువు

కోవెలకుంట్ల: అత్యంత పవిత్రమైన రంజాన్ పండగ వేడుకలను శనివారం బనగానపల్లె నియోజకవర్గంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గత నెల 23వ తేదీన నెలవంక కన్పించడంతో రంజాన్ మాసం ప్రారంభమైంది. నెల రోజుల కఠోర ఉపవాస దీక్షల అనంతరం శుక్రవారం రాత్రి నెలవంక దర్శనమివ్వడంతో గ్రామాల్లో పండగ సందడి నెలకొంది. ఈదుల్‌ఫితర్‌ను పురస్కరించుకుని ఈద్గాల వద్దకు వెళ్లి ఫేజ్‌ఇమాం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నమాజ్ చేసుకున్నారు. పెద్దలు, చిన్నారులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్‌ముబారక్ తెలుపుకున్నారు.

సంజామల(కోవెలకుంట్ల): ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ పండగ వేడుకలను శనివారం సంజామల మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు ఉదయాన్నే ఈద్గాల వద్దకు వెళ్లి ఫేజ్‌ఇమాం ఆధ్వర్యంలో ఈదుల్‌ఫితర్ నమాజ్ చేసుకున్నారు.

అవుకు: మండల కేంద్రం అవుకుతోపాటు గ్రామాల్లో శనివారం రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక జామియా మసీదులో ముస్లింలు ప్రార్థనలు చేశారు. అనంతరం అందరూ కలిసి కట్టుగా గ్రామసమీపంలోని ఎర్రమల కొండల్లో ఉన్న ఈద్గా వద్దకు వెళ్లి మత పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరిని ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

డోన్ టౌన్: మండల కేంద్రం డోన్‌తోపాటు గ్రామాల్లో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. మసీదులలో ప్రత్యేక నమాజ్ చేశారు. ఖురాన్, మహమ్మద్ ప్రవక్త బోధనలు ఈ సందర్భంగా మత పెద్దలు వివరించారు. నవాజ్ అనంతరం ఈద్గా మైదానంలో ఉన్న తమ పూర్వీకుల, పెద్దల సమాధులకు ప్రార్థనలు చేశారు. అనంతరం ఒక్కరినొకరు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. డీఎస్పీ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సీఐ శేషయ్య, ఎస్‌ఐలు శరత్‌కుమార్‌రెడ్డి, ఎఎస్‌ఐలు గోపాల్, భాస్కర్, రామసుబ్బారెడ్డి, సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు.

బేతంచెర్ల : మండల కేంద్రం బేతంచెర్లతోపాటు గ్రామాల్లో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి.


డోన్‌లో నమాజ్ చేస్తున్న ముస్లింలు


కోవెలకుంట్లలోని ఈద్గావద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

ఇద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పెద్దలు, పిల్లలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల ఖాజీనూర్ అహ్మద్ రంజాన్ పవిత్రతను వివరించారు. సిమెంటునగర్ గ్రామంలోని మసీదు చాంద్ బాషా రంజాన్ సందేశాన్ని వినిపించారు. ఆయా కార్యక్రమాల్లో ముస్లిం పెద్దలు ఖాజహుస్సేన్, పిట్టల జాకీర్, మూర్తుజావలి, సంధాని బాషా, జాకిరుల్లాబేగ్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్యాపిలి: మండల కేంద్రం ప్యాపిలితో పాటు గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈద్ ఉల్ ఫితర్ పర్వదినాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మహబూబ్ సుభాని కట్ట నుంచి ఉదయాన్నే ముస్లిం సోదరులు తక్బీర్ పఠిస్తూ కొత్త ఈద్గాకు చేరుకున్నారు. ఈద్గాలో హాఫీజ్ మహబూబ్ ఖాన్ ఈద్ ఉల్ ఫితర్ విశిష్టతను వివరించారు. ప్రార్థనల అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు.

బనగానపల్లెరూరల్: మండల కేంద్రం బనగానపల్లెతోపాటు గ్రామాల్లో శనివారం రంజాన్ వేడుకలు


సంజామలలో ప్రార్థనలు నిర్వహిస్తున్నముస్లిం

ఘనంగా జరిగాయి. ముస్లిం సోదరులు ఉదయం ఆయా గ్రామాల్లో ఉన్న మసీద్‌లు, ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక నమాజ్ చేశారు. స్థానిక ఈద్గా నగర్ కాలనీలో ఉన్న ఈద్గా, భానుముక్కలలోని ఈద్గాలలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక ప్రార్థనాలు చేశారు. ఆయా ఈద్గాలలో మతపెద్దలు రంజాన్ విశిష్టతను వివరించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని పలువురు ముస్లిం సోదరులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.


ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ముస్లిం మైనార్టీ నాయకులు


కొలిమిగుండ్లలో ప్రార్థనలో పాల్గొన్న ముస్లింలు


ప్యాపిలిలో ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటున్న ముస్లిం సోదరులు


బేతంచెర్లలో ప్రార్థన చేస్తున్న ముస్లింలు

కొలిమిగుండ్ల : మండల కేంద్రం కొలిమిగుండ్లతో పాటు గ్రామాల్లో శనివారం రంజాన్ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య జరిగాయి. కొలిమిగుండ్లలో లక్ష్మీనరసింహస్వామి కొండకు వెళ్లే మార్గాన ఉన్న ఈద్గా ప్రదేశానికి ముస్లింలు పెద్ద ఎత్తున చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా మసీదుల్లో మత పెద్దలు అల్లా శాంతి సందేశాన్ని వినిపించారు.

ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి

– బాధ్యతలు స్వీకరించిన సీఐ మల్లికార్జున గుప్త


సీఐ మల్లికార్జునగుప్తా

బనగానపల్లె: శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరూ సహకారం అందజేయాలని, ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని సీఐ మల్లికార్జున గుప్త తెలిపారు. ఇక్కడ ఉన్న సీఐ సుబ్బరాయుడు అనంతపురం బదిలీకాగా శనివారం ఆయన స్థానంలో బాధ్యతలు స్వీకరించిన మల్లికార్జున గుప్త ప్రతిఒక్కరూ ప్రశాంత జీవనం సాగించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించమని, ఎంతవారైనా శిక్ష తప్పదని హెచ్చరించారు.

ఎస్‌ఐలుగా నవీన్‌బాబు, వీరాంజనేయులు


ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరిస్తున్ననవీన్‌బాబు


బాధ్యతలు స్వీకరించిన ఎస్‌ఐ వీరాంజనేయులు

బనగానపల్లె ఎస్‌ఐలుగా నవీన్‌బాబు, వీరాంజనేయులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్‌ఐ శంకర్‌నాయక్ గతంలోనే బదిలీ కాగా మరో ఎస్‌ఐ రామిరెడ్డి ప్రమాదానికి గురై సెలవుల్లో ఉన్నారు. ఈ మేరకు ఎస్‌ఐలుగా వారు బాధ్యతలు స్వీకరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు తమవంతు కృషి చేస్తామని వారు తెలిపారు.

లెనిన్ జయంతి

డోన్ టౌన్: మార్క్సిస్టు లెనిన్ జయంతిని పురస్కరించుకొని శనివారం నాయకులు జెండా ఆవిష్కరించి కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. భూమి, భుక్తి, విముక్తి కోసం నూతన ప్రజా స్వామిక విప్లవమే లక్ష్యంగా 1969 నుంచి నేటి వరకు అనేక మంది విప్లవకారులు ప్రాణాలను త్యాగం చేస్తున్నారని ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకుడు ధర్మారం రంగనాయకు కొనియాడారు.

అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు


ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆయన కుమారుడు కాటసాని ఓబులరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన మంగంపేట తండా వాసులు

బనగానపల్లెరూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలు, కుల,మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. అవుకు మండలంలోని మంగంపేటతండా గ్రామానికి చెందిన 15 గిరిజన టీడీపీ కుటుంబాలు ఆ పార్టీనివీడి శనివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆయన కుమారుడు కాటసాని ఓబులరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పితావత్‌గోవింద్‌నాయక్, పితావత్‌మల్లీనాయక్, పితావత్ రవినాయక్, కుర్ర వెంకట రమణనాయక్, శ్రీరామ్‌నాయక్, వెంకటేష్‌నాయక్, శంకర్‌నాయక్, రామ్లానాయక్, కిట్టునాయక్, తులసినాయక్ తదితరులకు ఎమ్మెల్యే కాటసాని వైఎస్సార్‌సీపీ కండువ వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పార్టీలకు అతీతంగా అందుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీ వీడీ వైఎస్సార్‌సీపీలో చేరడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఎంతో మంది అర్హత కలిగిన గిరిజనులకు ప్రభుత్వ బంజరు భూములను ఇప్పించడం జరిగిందని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో మంగంపేట తాండాకుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు మద్దిలేటినాయక్, తిరుపాల్‌నాయక్, పరశురామ్‌నాయక్, బీజూనాయక్,బీజూ మద్దిలేటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం... రైతన్నకు నష్టం


గుళ్లదూర్తి సమీపంలో నేలవాలిన వరిపంట

కోవెలకుంట్ల: మండు వేసవికాలంలో కురిసిన అకాల వర్షం వరి రైతులకు నష్టం మిగిల్చింది. స్థానిక వ్యవసాయ సబ్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో శుక్రవారం రాత్రి ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. వేసవికాలం కావడంతో ఉదయం నుంచి ఎండతీవ్రత అధికంగాఉండి రాత్రి వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకుని మోస్తరు వర్షం కురిసింది. అకాల వర్షం వేసవి నుంచి ఉపశమనం కల్గించినా ఈ ఏడాది రబీ సీజన్‌లో సాగు చేసిన వరి పంటకు నష్టం చేకూర్చింది. పైరు కోత, నూర్పిడి దశలో ఉండగా పెనుగాలులతో కూడిన వర్షంతో పైరు నేలవాలింది. కల్లాల్లో ఆరబోసుకున్న మిరప, మొక్కజొన్న దిగుబడులు వర్షానికి తడవకుండా కాపాడుకునేందుకు రైతులు ఇబ్బందులు పడ్డారు. పట్టాలు కప్పుకుని దిగుబడులను కాపాడుకున్నారు.

వడగండ్ల వాన

అవుకు: మండల పరిధిలోని ఇస్రానాక్ తండాలో శనివారం వడగండ్ల వాన కురిసింది. గ్రామంలో దాదాపు రెండుగంటల పాటు ఏకధాటిగా వడగండ్ల వర్షం కురవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. గులకరాళ్ల సైజులో వడగండ్లు పడటంతో గ్రామస్తు లు భయాందోళనకు గురయ్యారు. అలాగే మండలంలో ఈదురు గాలులతో వర్షం కురువడంతో పలుచోట్ల చెట్లు నెలకొరిగాయి. మండలంలో శుక్రవారం రాత్రి నుంచి భారీ వర్షం కురవటంతో 18.5 శాతం వర్షపాతం నమోదు అయ్యిందని అధికారులు తెలిపారు. అకాల వర్షానికి వరి, మొక్కజొన్న, మిరప రైతులకు నష్టం వాటిల్లింది.

అట్టహాసంగా తిరుమలరెడ్డి ప్రమాణ స్వీకారం


చైర్మన్‌గా ప్రమాణం చేస్తున్న తిరుమల రెడ్డి

డోన్ టౌన్ : డోన్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా తిరుణాంపల్లె తిరుమల రెడ్డి ప్రమాణ స్వీకారం శనివారం అట్టహాసంగా సాగింది. ముందుగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్వగృహం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కోట్లవారి పల్లెకు పట్టణంలో ర్యాలీగా వెళ్లారు. అక్కడ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బ్యాంక్ ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో తిరుమలరెడ్డి చేత చైర్మన్‌గా బ్యాంక్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి సుబ్బయ్య ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్రమీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, జెడ్పీటీసీ సభ్యుడు రాజ్‌కుమార్, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి సేవలందిస్తున్న తిరుమల రెడ్డికి న్యాయం జరిగిందన్నారు. వైఎస్సార్‌సీపీలో కష్టపడి పని చేసే వారికి అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయనేందుకు మరో నిదర్శనం తిరుమలరెడ్డి అని అన్నారు. మంత్రి బుగ్గన ఆశయం మేరకు రైతుల అభ్యున్నతికి కృషి చేస్తానని, రైతుల తమస్యలను నేరుగా తన దృష్టికొస్తే పరిష్కార చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా తిరుణాంపల్లె తిరుమల రెడ్డి తెలిపారు. అనంతరం తిరుమల రెడ్డిని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన రైతులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. అదేవిధంగా ప్రజా ప్రతినిధులను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ రామచంద్రుడు, ప్రస్తుత వైస్ చైర్మన్ మదన్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొట్రికె హరికిషన్, కౌన్సిలర్లు దినేష్‌గౌడ్, దారా హరినాథ్‌రెడ్డి, రైల్వే నాగేంద్ర, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పోస్టు ప్రసాద్, డైరెక్టర్ అనుమన్న, కృష్ణగిరి సింగిల్ విండో చైర్మన్ బ్రహ్మానందరెడ్డి, సచివాలయాల గృహ సారథుల సమన్వయకర్త కురుకుంద హరి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చంద్రన్న, ఎద్దుపెంట సర్పంచ్ బంగారు జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

జనావాసాల్లోకి జింక

ప్యాపిలి: అడవి నుంచి దారి తప్పిన ఓ జింక శనివారం జనావాసాల్లోకి వచ్చింది. పట్టణ సమీపంలోని గుడిపాడు రహదారి మీదుగా కుమ్మరి వీధిలోకి ప్రవేశించిన జింకను స్థానికులు గమనించారు. అయితే అప్పటికే అది కుక్క కాటుకు గురై ఉండటంతో అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. జింకకు ప్రథమ చికిత్స నిర్వహించిన స్థానికులు అటవీశాఖ అధికారుల సూచనల మేరకు అడవిలోకి వదిలేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ప్యాపిలి: మండల పరిధిలోని పోతుదొడ్డి గ్రామంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో శివకృష్ణ (22) మృతి చెందాడు. ప్యాపిలికి చెందిన వెంకటేశ్, సుంకురత్నమ్మల కుమారుడు శివకృష్ణ బంధువు హరికృష్ణతో కలసి ద్విచక్రవాహనంపై గుత్తికి వెళ్లాడు. తిరిగు ప్రయాణంలో పోతుదొడ్డి వద్దకు రాగానే కేఏ 07 బి 3786 నంబర్ లారీ మామిడికాయల మార్కెట్ నుంచి రోడ్డుపైకి వస్తూ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో శివకృష్ణ అక్కడికక్కడే మృతి చెందగా హరికృష్ణకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హరికృష్ణను ఆసుపత్రికి తరలించారు.

మద్దిలేటయ్య క్షేత్రంలో భక్తుల సందడి


నరసింహస్వామిని దర్శించుకునేందుకు తరలివచ్చిన భక్తులు

బేతంచెర్ల: మండల పరిధిలోని వైష్ణవ పుణ్య క్షేత్రమైన శ్రీ మద్దిలేటి నరసింహస్వామి ఆలయం శనివారం భక్తుల సందడి నెలకొంది. ఉభయ కర్నూ లు జిల్లాతో పాటు తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయం కిక్కిరిసిపోయింది. వేకువజామున ఆల య పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి, అమ్మవార్లకు అభిషేకం, ఆకుపూజ, కుంకుమార్చన, మహామంగళహారతి, వరపూజ నిర్వహించి మొక్కు లు చెల్లించుకున్నారు. సేవా టికెట్స్, లడ్డు ప్రసాదం, గదుల బుకింగ్, అన్నదానం చందాలు, గండా దీపం, విరాళాలు, కల్యాణ కట్ట తదితర సేవల ద్వారా రూ. రూ.7,13,433 ఆదాయం వచ్చి నట్లు ఆలయ ఈఓ పాండు రంగారెడ్డి, ఆలయ చైర్మన్ సీతారామచంద్రుడు తెలిపారు. డోన్ పట్ట ణానికి చెందిన గోపాల్ రెడ్డి, శకుంతల దంపతులు స్వామి వారి ఆలయ పునర్నిర్మాణానికి రూ.1,00, 116 విరాళం అందజేశారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు లక్ష్మణ్ నాయుడు, రామచంద్రుడు, హనుమంత్ రెడ్డి, క్రిష్టా రెడ్డి, వెంగళరెడ్డి పాల్గొన్నారు.

శ్రీమద్దిలేటిస్వామి ఆలయ ధ్వజస్తంభానికి పూజలు


ధ్వజస్తంభానికి పూజలు చేస్తున్న దృశ్యం

బేతంచెర్ల: ప్రసిద్ధ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో సుమారు రూ. 4 కోట్లతో చేపట్టిన పునర్నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఆలయం ముందు నూతనంగా ధ్వజస్థంభ ప్రతిష్ఠకు ఓర్వకల్లు మండలం, కొంతలపాడు గ్రామానికి చెందిన మద్దయ్య రూ. 4.50 లక్షలు విరాళం ఇచ్చారు. గుంటూరు జిల్లా, చెరుకుపల్లె నుంచి 57 అడుగుల టేకు ధ్వజస్థంభాన్ని శనివారం బేతంచెర్ల మీదుగా ఆలయానికి తరలించారు. ఈ మేరకు బేతంచెర్లలో ధ్వజస్తంభానికి విశ్వ హిందూ పరితషత్, హిందూ సోదరులు, ఆలయ ఈఓ పాండురంగారెడ్డి, చైర్మన్ రామచంద్రుడు, వేదపండితులు జ్వాలాచక్రవర్తి, కళ్యాణ చక్రవర్తి, ప్రధాన అర్చకుడుమద్దిలేటి స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వైఎస్సార్ నాయకులు చంద్రారెడ్డి, విశ్వహిందూ పరిషత్, సమరసతా సేవా ఫౌండేషన్ కమిటీ సభ్యులు బుగ్గన చంద్రమౌలీశ్వర్‌రెడ్డి, మల్లు హుసేన్‌రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నడిరోడ్లలో విద్యుత్ స్తంభాలు!


మాదన్న నగర్‌లో నడిరోడ్డులో ఉన్న విద్యుత్ స్తంభం

డోన్ : పట్టణంలో అక్కడక్కడ విద్యుత్ స్తంభాలు నడిరోడ్లలో ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాకపోకలకు ఇబ్బందిగా ఉందని ఆయా కాలనీల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సెక్రటరియేట్ రోడ్డుగా పేరుగాంచిన ఎంపీడీఓ ఆఫీస్‌తో పాటు కంబాలపాడు సర్కిల్, కేఈ మాదన్న నగర్, సాయిబాబా గుడి ప్రాంతాల్లో నడిరోడ్లపైనే విద్యుత్ స్తంభాలు ఉన్నాయి. వాహనచోదకులు, పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రత్యేకించి వృద్ధులు, చిన్నారులు అవస్థలు పడుతున్నారు. ఆటో, ట్రాక్టర్ ఆయా కాలనీలకు రాలేని పరిస్థితి. వర్షాకాలంలో షార్ట్ సర్క్యూట్ సంభవిస్తుందనే భయం వేధిస్తుంటుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే నడివీధుల్లో ఉన్న విద్యుత్ స్తభాలను మార్చేందుకు అయ్యే వ్యయాన్ని మున్సిపాలిటీ భరిస్తుందని చైర్మన్ రాజేష్ తెలిపారు. ఇప్పటికే అంచనాలు తయారు చేసి విద్యుత్ అధికారులకు పంపినట్లు ఆయన తెలిపారు.


సాయిబాబా గుడి వద్ద రోడ్డులో విద్యుత్ స్తంభం

రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం ద్రోహం

బనగానపల్లెరూరల్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి ఇవ్వాల్సిన ప్రత్యేక హోదాతో పాటు పలు సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేస్తోందని సీపీఐ జిల్లా సమితి నాయకులు బాలకృష్ణ విమర్శించారు. బీజేపీని సాగనంపు దాం–దేశాన్ని కాపాడుకుందాం ప్రచార కార్యక్రమం శనివారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం కూడలిలో నిర్వహించారు. బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇస్తామన్న ప్రత్యేక హోదాతో పాటు పలు హామీలను విస్మరించిందని ఆరోపించారు.

DOCUMENT MISSING

I, **Katasani Rami Reddy** age 57 years S/o **K.Obul Reddy,** R/o H.No:9-115, Muthumiya Street, Banaganapalli Town, Nandyal dist, AP., I have lost My Original Document No:891/1997 of Venkatapuram Village, Banaganapalli Mandal while I am coming to Banaganapalli from Nandavaram in his Car. If anyone found, please inform at the above address.